# హైకోర్టు తీర్పు వెంటనే అమలు చేయకపోతే ఓసి పనులు అడ్డుకుంటాం..

**జాతీయ ప్రధాన కార్యదర్శి బి.వెంకట్.**

ప్రజా స్ఫూర్తి, భద్రాద్రి కొత్తగూడెం: టేకులపల్లి మండలం కోయగూడెం ఓసి 2 నిర్వాసితులకు హైకోర్టు తీర్పు ప్రకారం భూమి నష్టపరిహారం, ఉద్యోగాలు ఇవ్వాలని అఖిల భారత వ్యవసాయ కార్మిక సంఘం జాతీయ ప్రధాన కార్యదర్శి బి.వెంకట్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు, హైకోర్టు తీర్పు ను హర్షిస్తూ ఆదివారం టేకులపల్లి మండల కేంద్రంలో నిర్వాసితులు భారీ ప్రదర్శన నిర్వహించారు, అనంతరం రేపాకుల శ్రీనివాస్ అధ్యక్షతన జరిగిన సభలో ఆయన మాట్లాడుతూ అటవీ హక్కుల చట్టం 2006 ప్రకారం ఏ ప్రాజెక్టు వల్లనైనా సాగు భూములు కోల్పోయిన గిరిజనులకు భూమికి బదులు భూమి, భూమి నష్టపరిహారం, ఉపాధి కల్పించాలని ఇవ్వాలని ఉన్నప్పటికీ నిర్వాసితులకు ఒక్క పైసా నష్టపరిహారం, పునరావాసం చెల్లించలేదు, దీంతో వ్యవసాయ కార్మిక సంఘం, నిర్వాసితుల సంఘం ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఉద్యమాలు



చేశామని, అదేవిధంగా హైకోర్టు లో న్యాయపోరాటం చేశామని , హైకోర్టు నిర్వాసితుల కు న్యాయం చేయాలని తీర్పు ఇవ్వడాన్ని ఆయన హర్షించారు, బేతంపూడి పిఏసీఎస్ చైర్మన్ లక్కినేని సురేందర్ మాట్లాడుతూ నిర్వాసితులకు న్యాయం చేయాలని, హైకోర్టు తీర్పు అమలు చేయాలని డిమాండ్ చేశారు, తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు మచ్చ వెంకటేశ్వర్లు, రాష్ట్ర కమిటీ సభ్యులు అన్నవరపు కనకయ్య , ఆదివాసీ గిరిజన సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు దుగ్గి క్రిష్ణ లు మాట్లాడుతూ ఐటీడీఏ పీవో, జిల్లా కలెక్టర్ లు హైకోర్టు తీర్పు అమలు జరిపి నిర్వాసితులకు న్యాయం చేయాలని కోరారు, ఏజెన్సీ ప్రాంతంలో గిరిజన హక్కులను కాలరాస్తూ జరుగుతున్న మైనింగ్ జరుగుతుందని అన్నారు,గత పదహారు సంవత్సరాలు గా నిర్వాసితులు చేసిన పోరాటం లో న్యాయం ఉన్నందువల్లనే హైకోర్టు తీర్పు ఇచ్చిందని అన్నారు,ఈ కార్యక్రమంలో సభాధ్యక్షులు రేపాకుల శ్రీనివాస్.బి.వెంకట్ , అఖిల భారత వ్యవసాయ కార్మిక సంఘం, జాతీయ ప్రధాన కార్యదర్శి.మచ్చ వెంకటేశ్వర్లు తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు, లక్కినేని సురేందర్,ప్యాక్స్, బేతంపూడి చైర్మన్ అన్నవరపు కనకయ్య, రాష్ట్ర కమిటీ సభ్యులు,దుగ్గి క్రిష్ణ ఆదివాసీ గిరిజన సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు సీఐటీయూ జిల్లా కమిటీ సభ్యులు భూక్యా రమేష్,జిల్లా కమిటీ సభ్యులు ఈసం నరసింహారావు,కడుదుల వీరన్న,పూనెం స్వామి, పూనెం చంద్రశేఖర్, దొడ్డ సంపత్ కుమార్, భూక్యా రవి,వస్రం నిర్వాసితులు పాల్గొన్నారు.

## ఘనంగా దేవి శరన్న వరాత్రి ఉత్సవాలు



జగద్గిరిగుట్ట, ప్రజాస్ఫూర్తి : దేవి శరన్నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకుని జగద్గిరిగుట్ట డివిజన్ పరిధిలోని పలు ప్రాంతాలలో దేవి శరన్నవరాత్రి ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా డివిజన్ పరిధిలోని సోమయ్య నగర్, సంజయ్ పురి కాలనీ, దేవమ్మ బస్తి, మైసమ్మ నగర్ తదితర బస్తీలలో ఏర్పాటు చేసిన అమ్మవారి మండపాలను స్థానిక కార్పొరేటర్ కొలుకుల జగన్ సందర్శించి అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాలను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ కొలుకుల జగన్ మాట్లాడుతూ కుల ,మత ,రాజకీయాలకు అతీతంగా వేడుకలను జరుపుకోవాలన్నారు. మండపాల నిర్వాహకులు సామరస్యంగా వేడుకలను నిర్వహించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో యూత్ నాయకులు కొలుకుల జైహింద్, మల్లేష్ గౌడ్, విఠల్ ముదిరాజ్ , గణేష్, విఠల్, మహేష్, సతీష్ గిరి. మనోజ్. కిరణ్ చారి. కిషోర్. రాజు. మండపాల నిర్వాహకులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## పలు శుభకార్యాలయాలో పాల్గొన్న బీఆర్ఎస్ నేత



తలకొండపల్లి, ప్రజాస్ఫూర్తి : తలకొండపల్లి మండల కేంద్రంలోని దేవకి గార్డెన్స్ లో వెల్జాల్ గ్రామ వాస్తవ్యులు ఇంజమూరి యాదయ్య మనువరాల నూతన పట్టు వస్త్రలంకరణలో పాల్గొని చిన్నారులను ఆశీర్వదించారు. హైదరాబాద్ ఇంజాపూర్ శ్రీరస్తు కన్వెన్షన్ హాల్ లో తలకొండపల్లి మండల రాంపూర్ గ్రామ వాస్తవ్యులు మెక్కాల నరసింహ కూతురు పాల్గొని చిన్నారిని ఆశీర్వదించారు. షాదనగర్ హాజీపల్లి గ్రామ మాజీ సర్పంచ్ సింగారం శ్రీనివాస్ తండ్రి దశదినకర్మ సందర్భంగా వారి చిత్ర పటానికి పూలు వేసి నివాళులర్పించారు.


## బాలకృష్ణన్ కమీషన్ పదవీ కాలం పొడిగించాలి

**మైనారిటీ జిల్లా అధ్యక్షుడు ఎండీ.యాకూబ్ పాషా**



ప్రజా స్ఫూర్తి,భద్రాద్రి కొత్తగూడెం: దళిత ముస్లింలకు, దళిత క్రిస్టియన్లకు వారి స్థితిగతులను అధ్యయనం చేసి ఎస్సీ హోదా కల్పించడానికి ఏర్పాటు చేయబడిన జస్టిస్ బాలకృష్ణన్ కమీషన్ పదవి కాలాన్ని మరో రెండేళ్ల పాటు పొడిగించాలని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మైనారిటీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు ఎండీ.యాకూబ్ పాషా ఆదివారం నాడు ఒక ప్రకటనలో కేంద్రాన్ని కోరారు. 1950 ప్రెసిడెన్సియల్ ఆర్డర్ ద్వారా హిందూ మతంలోని దళితులకు ఎస్సీ హోదా, 1956లో సిక్కులకు, 1990లో బుద్ధిస్టులు ఎస్సీ హోదా కలిగి ఉండగా.. వీరి కంటే ముస్లింలు, క్రైస్తవులు వెనుకబడి ఉన్నారని, ఉమ్మడి ఆంధ్ర ప్రదేశ్ లో బీసీ ఈలో కొన్ని జన సముదాయాలు ఎస్సీ హోదాలను కలిగి ఉన్నారని గుర్తు చేశారు. ముస్లింలు, క్రైస్తవులను సైతం ఎస్సీ హోదా కల్పించాలని కొంతమంది సుప్రీంకోర్టును ఆశ్రయించడంతో సుప్రీంకోర్టు కమీషన్ వేయాలని కేంద్ర ప్రభుత్వాన్ని ఆదేశించింది. దాంతో కేంద్ర ప్రభుత్వం కమీషన్ ఆఫ్ ఎంక్వైరీ యాక్ట్ 1952, సెక్షన్ 3 ప్రకారం కేంద్ర సామాజిక న్యాయ సాధికారత మంత్రిత్వ శాఖ గెజిట్ నోటిఫికేషన్ జారీ చేసి, సుప్రీంకోర్టు రిటైర్డ్ ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ కె.ఎన్.బాలకృష్ణన్ నేతృత్వంలో కమీషన్ ఏర్పాటు చేసింది. ఆ కమీషన్ వేసి నేటికి (అక్టోబర్ 06) రెండు సంవత్సరాలు గడిచినను కమీషన్ కు కేంద్ర ప్రభుత్వం నేటి వరకు కార్యాలయాన్ని ఏర్పాటు చేయలేదని, దీని కారణంగా విచారణ పూర్తి స్థాయిలో జరగనందున ఆ కమీషన్ గడువు పెంచి దేశవ్యాప్తంగా పూర్తి స్థాయిలో అధ్యాయనం చేసి దళిత ముస్లింలకు, దళిత క్రిస్టియన్ లకు ఎస్సీ హోదా కల్పించేలా తగు చొరవ చూపాలని కేంద్ర ప్రభుత్వాన్ని ఎండీ.యాకూబ్ పాషా కోరారు.

# ఘనంగా దేవి శరన్న వరాత్రి ఉత్సవాలు



కుత్బుల్లాపూర్, (ప్రజాస్ఫూర్తి) : దేవి శరన్నవరాత్రి ఉత్సవాల సందర్భంగా నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని కేటీఆర్ కాలనీ, సాయి బృందావన్ కాలనీ, బాచుపల్లి ప్రాంతాలలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కె.పి.వివేకానంద్ ముఖ్య అతిథిగా హాజరై అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం కేటీఆర్ కాలనీలో నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు రంగరాయ ప్రసాద్, కార్పొరేటర్ రవికిరణ్ ల ఆధ్వర్యంలో, నిజాంపేట్ సాయి బృదవనం ఎస్టేట్ ఆధ్వర్యంలో, బాచుపల్లి లో కార్పొరేటర్ ఆగం రాజు వారి ఆధ్వర్యంలో ఏర్నాటు చేసిన అమ్మవారి మండపాలను కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కె.పి.వివేకానంద్ సందర్శించి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ ధనరాజ్ యాదవ్, కార్పొరేటర్లు రాఘవేంద్ర రావు, బాలాజీ నాయక్, సీనియర్ నాయకులు సాంబాశివా రెడ్డి, బొబ్బా శ్రీను, ముత్యాలు, బిక్షపతి, సతీష్ , కాలనీ పెద్దలు, కాలనీ వాసులు, మహిళామణులు, పిల్లలు, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా దేవి నవరాత్రి ఉత్సవాలు



ప్రజాస్ఫూర్తి, కుత్బుల్లాపూర్ : దుర్గా దేవి నవరాత్రి ఉత్సవాలలో భాగంగా కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జ్ కోలన్ హన్మంత్ రెడ్డి నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ మల్లంపేట్ లోని కేవీర్ వెంచర్, బాచుపల్లి లో అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలో పాల్గొన్నాడు. ప్రజలు ఆయురారోగ్యాలతో, సుఖ:సంతోషాలతో ఉండాలని అమ్మవారికి పూజ కార్యక్రమాలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు కొలన్ శ్రీనివాస్ రెడ్డి, పద్మ రావు, ఎన్. ఎమ్. సి కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొలన్ రాజశేఖర్ రెడ్డి, చందు గౌడ్, వీరేష్ గౌడ్, శంకర్ రెడ్డి, జి. అశోక్, గోంగూలా నవీన్, వరప్రసాద్, వెంకట్ రెడ్డి, సుబ్రమణ్యం, హరి వర్ధన్ రావు, తదితరులు పాల్గొన్నారు.

## బాక్స్ క్రికెట్ టోర్ని ప్రారంభం...



మేడిపల్లి, (ప్రజాస్ఫూర్తి ) : క్రీడలతో శారీరక దృఢత్వంతో పాటు మానసిక ఉల్లాసం కలుగుతుందని పీర్జాదిగూడ మేయర్ అమర్ సింగ్ అన్నారు.శనివారం పీర్జాదిగూడ కార్పొరేషన్ పరిధిలోని 3వ డివిజన్ లో యువజన కాంగ్రెస్ నాయకులు చిలుముల అజయ్ రెడ్డి అధ్వర్యంలో నిర్వహిస్తున్న బాక్స్ క్రికెట్ టోర్ని ప్రారంభోత్సవంలో టీ.పీసీసీ ఉపాధ్యక్షుడు,మేడ్చల్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ తోటకూర వజ్రెష్ యాదవ్,మాజీ ఎమ్మెల్యే మలిపెద్ది సుధీర్ రెడ్డిలతో కలిసి ప్రారంభించారు.ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ క్రీడలు మానసిక ఉల్లాసంతో పాటు,శారీరక దృఢత్వాన్ని పెంపొందిస్తాయని అన్నారు.ప్రతి ఒక్కరూ ఆరోగ్యాన్ని కాపాడుకోవడం కోసం ఆటలు,వ్యాయామం లాంటివి చేయాలని అన్నారు.ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ కుర్ర శివకుమార్ గౌడ్,పీర్జాదిగూడ కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తుంగతుర్తి రవి,కో అప్షన్ సభ్యులు చిలుముల జగదీశ్వర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## బతుకమ్మ చీరల పంపిణీ షురూ.. కానీ వారికి మాత్రమే

* **మంత్రి సీతక్క ప్రత్యేక చొరవతో..**
* **రాష్ట్రంలోని ఆరు జిల్లాల్లో మాత్రమే చీరల పంపిణీకి ఏర్పాట్లు**

ములుగు, అక్టోబర్ 6 : పంచాయతీరాజ్ శాఖ మంత్రి సీతక్క ప్రత్యేక చొరవ తీసుకొని రాష్ట్రంలోని ఆరు జిల్లాల మహిళా సంఘాల సభ్యులకు బతుకమ్మ చీరలను కానుకగా ఇచ్చేందుకు ఏర్పాట్లు చేశారు. గత ప్రభుత్వంలో రేషన్ కార్డుల్లో నమోదైన 18 ఏండ్లు నిండిన ప్రతి మహిళకూ బతుకమ్మ చీరలు అందించగా.. ప్రస్తుత ప్రభుత్వం తెలంగాణ ఆడపడుచుల చీరల పంపిణీ పేరుతో నూతన పథకాన్ని రూపొందించింది.

# బీసీ ఉద్యమంలో ముదిరాజులు.. కీలక పాత్ర పోషించాలి

* **విద్య-ఉపాధి, ఆరోగ్యం, రాజ్యాధికారం ..మన నినాదం కావాలి**
* **రాబోవు ఎన్నికల్లో ముదిరాజులు విజయదుందుభి మోగించాలి**
* **ముదిరాజ్ మహాసభ ముఖ్య నాయకుల సమావేశంలో జాతీయ ప్రధాన కార్యదర్శి కాసాని ముదిరాజ్ వీరేశ్ వెల్లడి :-**



కుత్బుల్లాపూర్, (ప్రజాస్ఫూర్తి) : వివేక వంతులు గతాన్ని వదిలిపెట్టి భవిష్యత్తును అందంగా మార్చుకోవాలని చూస్తారని ముదిరాజ్ మహాసభ జాతీయ ప్రధాన కార్యదర్శి కాసాని వీరేశ్ ముదిరాజ్ స్పష్టం చేశారు. స్థానిక సంస్థలకు వెళ్ళే ముందు కులగణన చేస్తామని ప్రస్తుత సీఎం ఎనుముల రేవంత్ రెడ్డి ఎన్నికల ప్రచార సభల్లో ఇచ్చిన హామీని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు. ఆదివారం వికారాబాద్ మున్సిపల్ పరిధిలో గల ఎన్నేపల్లిలో గల చాయా ఇన్ బంక్వెట్ హాల్ లో వికారాబాద్ జిల్లా ముదిరాజ్ మాహాసభ ముఖ్య నాయకుల సమావేశం ఆ సంఘం అధ్యక్షుడు గొట్టిముక్కల శ్రీనివాస్ ఆధ్వర్యంలో జరిగింది..ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా ముదిరాజ్ మహాసభ జాతీయ ప్రధాన కార్యదర్శి కాసాని వీరేశ్ ముదిరాజ్ హాజరయ్యారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యఉపాధి, ఆరోగ్యం, రాజ్యాధికారం అనే మూడు అంశాలతో ముదిరాజులు ముందుకు సాగాలనే లక్ష్యాన్ని నిర్దేశించుకోవాలని పేర్కొన్నారు.

* **సంస్థాగత ఎన్నికలో మనదే పై చేయి కావాలి :-**

స్థానిక నేతలు ఇంచార్జీలు ప్రతి గ్రామ ,బూత్ స్థాయి నుండి రాష్ట్ర స్థాయి వరకు పకడ్బందీగా కార్యాచరణను రూపొందించుకోవాలని కాసాని వీరేశ్ సూచించారు. ముదిరాజుల రాజ్యాధికార దిశగా ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు. ముదిరాజులు అడుక్కునే స్థితికి దిగజారకుండా. వ్యవస్థలను శాసించగలిగే స్థితికి ఎదగాలన్నదే తన ఆకాంక్షగా వీరేశ్ చెప్పుకొచ్చారు. మనలో మనకు ఐక్యత లోపించడం కారణంగా.. మరో వ్యక్తి కి అధికారం కట్టబెట్టి మనం అన్ని రకాల హక్కులను,అవసఖలను పోగొట్టుకుంటున్నామని అన్నారు..

* **పార్టీలు ఏమైనా ..ఏదైనా మన**



**ముదిరాజుల ఎజెండా ఒక్కటే ఉండాలి**

రాజకీయంగా ఎదగాలనుకునే ముదిరాజులను మనం వెన్నుతట్టి ప్రోత్సహించుకోవాలని కాసాని వీరేశ్ ముదిరాజ్ సమావేశంలో నాయకులకు సూచించారు.మనం కలిసి ఉన్నాం కానీ ఒక్కటిగా లేమని చాలామంది విమర్శిస్తున్నారని, ఆ మాటలను విన్నపుడు బాధగా అనిపిస్తుందని వీరేశ్ అన్నారు. ఇప్పటికైనా మనమంతా కలిసి ఒకటై మన జాతిని ..జాతి గౌరావాన్ని ..ఔన్నత్యాన్ని చాటుదామని అన్నారు.కింది స్థాయి నుండి ముదిరాజ్ లీడర్ గా ఎదిగేందుకు మనమే ఒకరినొకరం సహకరించుకోవాలని అన్నారు . ముదిరాజ్ జాతి ఎదిగేందుకు హక్కులు సాధించడానికి చదువుకున్న యువత ,పెద్దల సహకారం పరస్పరం ఉంచుకోవాలన్నారు.

* **ముఖ్యమంత్రి కామారెడ్డి లో ఇచ్చిన మాట నిలబెట్టుకోవాలి :-**


ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి కామారెడ్డి లో ఇచ్చిన మాట నిలబెట్టుకోవాలని,జీఓ .ఎం.ఎస్. నం/15 ను అమలు చేయాలనీ కాసాని వీరేశ్ ముదిరాజ్ డిమాండ్ చేశారు.. కామారెడ్డిలో కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ప్రచార సభలో అప్పటి పీసీసీ చీఫ్ , నేడు సీఎం ఎనుముల రేవంత్ రెడ్డి బిసి డిక్లరేషన్ చేసినప్పుడు ముదిరాజులకు పూర్తి న్యాయం చేస్తామని హామీ ఇచ్చారు. ఆ మాటను నిలబెట్టుకోవాలని ముదిరాజు మహాసభ వేదికగా వీరేశ్ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.. అదేవిధంగా జిల్లాలోని నియోజక వర్గాల్లో ముదిరాజ్ భవన నిర్మాణాలకు ఇంఛార్జులు కృషి చేయాలనీ కోరారు..నియోజక వర్గాల్లో ముదిరాజ్ భవన నిర్మాణాలు ఏర్పాటు చేసుకుంటే మనకంటూ ఒక వేదిక ఏర్పాటవుతుందని ..మనం సమిష్టిగా నిర్ణయాలు తీసుకోవడనికి ..ఆలోచనలు పంచుకోవడానికి ..మనమంతా ఒకరినొకరం సహరికించుకోవడాని అవకాశం ఏర్పడుతుందని వీరేశ్ అన్నారు ..ఈ సమావేశం అనంతరం సంఘానికి సేవలందించిన పలువురు ముదిరాజ్ సంఘం పెద్దలను, నాయకులను వీరేశ్ సన్మానించారు.అనంతరం ముఖ్య అతిథిగా విచ్చేసిన కాసాని వీరేష్ ముదిరాజును వికారాబాద్ జిల్లా నాయకులు సన్మానించారు.ఈ కార్యక్రమంలో కొడంగల్ ,పరిగి, తాండూర్ వికారాబాద్ నియోజక వర్గాల ముఖ్య నాయకులు, యువ నాయకులు పాల్గొన్నారు.

## సెంచరీకి చేరువలో టమాటా ధరలు




హైదరాబాద్: టమాట ధరలు భారీగా పెరుగుతున్నాయి. నెలన్నర క్రితం వరకు కిలో రూ.20 నుంచి రూ.30 పలికిన ధర ఇప్పుడు రూ.100కు చేరువవుతోంది. ప్రస్తుతం రైతుబజార్లు, హోల్సేల్లో కిలో టమాట ధర రూ.6080 ఉండగా.. రిటైల్ మార్కెట్లో రూ.100కు చేరువైంది. డిమాండ్కు సరిపడా టమాట రాకపోవడమే ఇందుకు కారణమని వ్యాపారులు చెబుతున్నారు. ఇటీవల కురిసిన భారీ వర్షాలకు టమాట పంట దెబ్బతిందని.. దీంతో ధరలు అమాంతం పెరిగాయని పేర్కొంటున్నారు.

## కెనడాలో వెయిటర్ ఉద్యోగాల కోసం.. వేల మంది భారతీయుల క్యూ



న్యూఢిల్లీ: మెరిసేదంతా బంగారం కాదని మరోమారు రుజువైంది. విదేశాలకు వెళ్తున్న మనవాళ్లంతా సుఖపడిపోతున్నారని, రాజభోగాలు అనుభవిస్తున్నారని అనుకుంటే అంతకంటే మూర్ఖత్వం మరోటి ఉండదని తాజాగా రుజువైంది. కెనడాలోని బ్రాంప్టన్లో ఉన్న తందూరి ఫ్లేమ్ రెస్టారెంట్ లో వెయిటర్, సర్వర్ ఉద్యోగాలకు 3 వేల మంది భారతీయ విద్యార్థులు క్యూ కట్టడం అక్కడి దారుణ పరిస్థితులను కండ్లకు కడుతున్నది. కిలోమీటరు పొడవున్న లైనులో ఉద్యోగార్థులు నిలబడి ఉన్న వీడియోలు సామాజిక మాధ్యమాల్లో వైరల్ అవుతున్నాయి. 'మేఘ్ అప్డేట్స్' ఎక్స్ ఖాతాలో షేర్ చేసిన ఈ వీడియో.. కెనడాలో చదువు, ఉద్యోగాలు కోరుకునే యువతకు ఈ వీడియో కనువిప్పు కలిగిస్తుందన్న చర్చ మొదలైంది. కొత్తగా ప్రారంభించబోయే రెస్టారెంట్ వెయిటర్, సర్వెంట్ జాబ్స్కు వేసిన అడ్వర్టైజ్మెంట్కు వచ్చిన రెస్పాన్స్ ఇదని అందులో పేర్కొన్నారు. ఎన్నో కలలతో కెనడాకు వెళ్లే భారతీయ విద్యార్థులు ఆత్మపరిశీలన చేసుకోవాల్సిన అవసరాన్ని ఈ వీడియో నొక్కి చెప్తున్నది. మాంద్యం తరుముకొస్తున్న వేళ విదేశాలకు వెళ్లకపోవడమే బెటరని కొందరు సలహా ఇస్తున్నారు.

## బిగ్ అలర్ట్.. మళ్లీ తుఫాన్లు.. భారీ వర్షాలు



అమరావతి: ఈ నెలలో అరేబియా సముద్రంలో ఒకటి, బంగాళాఖాతంలో రెండు తుఫాన్లు ఏర్పడే అవకాశాలు ఉన్నాయని ఇండియన్ మెట్రోలాజికల్ డిపార్ట్మెంట్ తెలిపింది. వీటి ప్రభావంతో ఈ నెల 10 తర్వాత కోస్తా జిల్లాల్లో మోస్తరు నుంచి భారీ వర్షాలు కురుస్తాయని తెలిపింది. మరోవైపు బంగాళాఖాతంలో ఉపరితల ఆవర్తన ప్రభావంతో రాబోయే 3 రోజులు రాష్ట్ర వ్యాప్తంగా మోస్తరు వర్షాలు పడొచ్చని పేర్కొంది. ఇవాళ మన్యం, అల్లూరి, పల్నాడు, జిల్లాల్లో మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందంది. ఆదివారం నాడు తూర్పు గోదావరి, ఏలూరు, అనంతపురం, నంద్యాల, అనకాపల్లి, కర్నూలు, ఎన్టీఆర్, నెల్లూరు తదితర జిల్లాల్లో వర్షాలు కురిశాయి. అత్యధికంగా రాజమహేంద్రవరంలో 53 మి.మీ వర్షపాతం నమోదు అయ్యింది. కొన్ని ప్రాంతాల్లో వర్షాలు కురిసినప్పటికీ రాష్ట్రంలోని మరికొన్ని జిల్లాల్లో మాత్రం వేడి వాతావరణం నమోదయింది. కావలిలో ఆదివారం గరిష్ఠంగా 37.6 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదయింది. అటు తెలంగాణలో కూడా అక్కడక్కడ వర్షాలు కురుస్తున్నాయి.

# కాలినడకన కుగ్రామానికి కూనంనేని..

* **గండ్ర బంధం గిరిజన పల్లె సందర్శన**
* గ్రామస్థులతో భేటీ..సమస్యల పరిష్కారానికి ఎమ్మెల్యే హామీ



ప్రజా స్ఫూర్తి, భద్రాద్రి కొత్తగూడెం: లక్ష్మీ దేవి పల్లి రెండు కిలో మీటర్ల మేర కాలినడకన..మరో రెండు కిలోమీటర్లు ట్రాక్టరుపై ప్రయాణించి గండ్ర బంధం గ్రామాన్ని కొత్తగూడెం శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివరావు చేరుకున్నారు. లక్ష్మీదేవిపల్లి మండలంలోని చింతకుంట గ్రామపంచాయతీ పరిధిలో ఉన్న గండ్రబంధం గ్రామం మారుమూల గ్రామానికి చెందిన మాజీ సర్పంచి భర్త తాటి రాధమ్మ భర్త సీనియర్ కార్యకర్త తాటి వెంకటేశ్వర్లు ఇటీవలే మృతి చెందారు. అతని సంస్మరణ సభ హాజరైన కూనంనేని కుటుంబ సభ్యులను ఓదార్చారు. అనంతరం గ్రామస్థులతో భేటీ అయ్యారు. ఈ సందర్భంగా కూనంనేని మాట్లాడుతూ గండ్రబంధం గ్రామం గత పాలకుల నిర్లక్ష్యం కారణంగా అభివృద్ధిలో తిరోగమిస్తోందని, గ్రామస్థుల గోడు పాటించుకోలేదని, గండ్రబంధం అని ఒక గ్రామం ఉందన్న విషయాన్ని విస్మరించి నిర్లక్ష్యం చేశారన్నారు. కిన్నెరసాని రెండు వాగులకు మధ్యలో గ్రామం ఉండటం వలన ప్రతియేటా గ్రామం ముంపుకు గురవుతోందని, ఈ గ్రామాన్ని చింతకుంటకు సమీపంలోపి తరలించేందుకు చర్యలు చేపట్టాడతామన్నారు. ముంపు సమస్యను అక్కడినుంచి జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకొచ్చారు. గ్రామం తరలింపు వరకు ప్రజలకు కావాల్సిన మౌలిక వసతుల కల్పనకు కృషిచేస్తాన్నానను. అయన వెంట సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా, జిల్లా కార్యవర్గ సభ్యులు, మండల కార్యదర్శి చంద్రగిరి శ్రీనివాసరావు, నాయకులు దీటి లక్ష్మీపతి, జలీల్ పాషా, కంటెం సత్యనారాయణ, దేవరగట్ల రాంబాబు, జోగా రాజబాబు, లక్ష్మి నారాయణ, రాంబాబు, గ్రామస్థులు వున్నారు.

## ఘనంగా కెవిపిఎస్ సంఘం 26 వ వార్షికోత్సవం



తలకొండపల్లి, ప్రజా స్ఫూర్తి : కెవిపిఎస్ సంఘం 26 వ సంవత్సరాల సందర్భంగా రంగారెడ్డి జిల్లా తలకొండపల్లి మండలం లింగరావుపల్లి గ్రామంలో అంబేద్కర్ చౌరస్తా దగ్గర ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కెవిపిఎస్ సంఘం రంగారెడ్డి జిల్లా కార్యదర్శి ప్రకాష్ కరత్ పాల్గొని జెండా ఆవిష్కరణ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కెవిపిఎస్ సంఘము ఏర్పడి తెలంగాణ రాష్ట్రంలో అనేక పోరాటాల ఫలితంగా సబ్ ప్లాన్ చట్టం ,దళితులకు స్మశాన వాటిక చట్టం, దళితులపై జరుగుతున్న దాడులపై , హోటల్లో,రెండు గ్లాసుల విధానంపై, సైకిల్ యాత్ర తెలంగాణ రాష్ట్రంలో చేయడం జరిగిందన్నారు. దేవాలయ ప్రవేశం, కుల వివక్షత పై, అలుపెరుగని పోరాటం చేసిన కెవిపిఎస్ సంఘం, ఆధ్వర్యంలో అనేక పోరాటాలు చేస్తుందని ముందు ముందు దళితుల హక్కుల కోసం ఎన్నో పోరాటాలు చేయవలసిన అవసరం ఉందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం దళితులకు ఇల్లు లేని వారికి ఇంటి స్థలం ఇచ్చి ఇల్లు నిర్మించి ఇవ్వాలని, వృద్ధాప్య పింఛన్, కొత్త రేషన్ కార్డులు, వికలాంగుల పింఛన్, దళితులకు 300 యూనిట్లు కరెంటు ఉచితంగా ఇవ్వాలని కెవిపిఎస్ సంఘం డిమాండ్ చేస్తూ పోరాటానికి సిద్ధం కావాలన్నారు. ఈ కార్యక్రమంలో కెవిపిఎస్ జిల్లా ఉపాధ్యక్షులు దుబ్బ చెన్నయ్య, లింగరావుపల్లి మాజీ సర్పంచి ఎల్లమ్మ చిన్న తిరుపతయ్య కెవిపిఎస్ తలకొండపల్లి మండల అధ్యక్షులు వల్లింపుల యాదయ్య , బండ గళ్ళ అంజయ్య, బక్కి. యాదయ్య, బొచ్చుపల్లి రాములు, వల్లింపుల ప్రభాకర్, బండ గళ్ళ పెద్ద తిరుపతయ్య, టేకూరి కుమార్, బండగల కృష్ణయ్య, బద్దుల, జంగయ్య బండ గళ్ళ మల్లయ్య, వల్లింపుల రామచంద్రయ్య, బండగల జంగయ్య, వల్లింపుల కుమార్, చంద్రశేఖర్ సంఘం సభ్యులు గ్రామ పెద్దలు యువజన నాయకులు పాల్గొన్నారు

## చెన్నంపల్లి గ్రామంలో అన్నపూర్ణాదేవి అవతారంలో దర్శనమిచ్చిన దుర్గాదేవి



తలకొండపల్లి, ప్రజాస్ఫూర్తి : రంగారెడ్డి జిల్లా తలకొండపల్లి మండలం చెన్నంపల్లి వెంకటాపూర్ గ్రామంలో శనివారం జరిగిన దుర్గామాత పూజలో శరన్నవరాత్రోత్సవ ఆహ్వానము శ్రీ అన్నపూర్ణాదేవి అవతారంలో అమ్మవారు దర్శనం ఇచ్చిన అమ్మవారు. కూరగాయల దండలతో అమ్మవారిని అలంకరించడం జరిగింది. భక్తులు, మాలదారులు, నియమ నిష్టలతో నిత్య పూజలతో అమ్మవారిని ఘనంగా పూజిస్తున్నారు చెన్నంపల్లి వెంకటాపూర్ శ్రీ దుర్గా దేవి నవరాత్రుల సందర్భంగా ప్రతిరోజు దేవాలయం వద్ద అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తున్న ఈ కార్యక్రమంలో దుర్గామాత కమిటీ గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## ఇవాళ్టి నుంచే తిరుమలలో ట్రాఫిక్ ఆంక్షలు.. కొండపైకి వాహనాలకు నో ఎంట్రీ !



తిరుమల శ్రీవారి భక్తులకు బిగ్ అలర్ట్. ఇవాళ్టి నుంచే తిరుమలలో ట్రాఫిక్ ఆంక్షలు కొనసాగనున్నాయి. కొండపైకి వాహనాలకు నో ఎంట్రీ ప్రకటించారు అధికారులు. తిరుమలలో బ్రహ్మోత్సవాలు సందర్భంగా రేపు గరుడ వాహన సేవ ఉంటుంది. దీంతో ఇవాళ్టి నుంచే తిరుమలలో ట్రాఫిక్ ఆంక్షలు కొనసాగనున్నాయి. ఇవాళ మధ్యాహ్నం 2 గంటల నుంచి ఎల్లుండి ఉదయం 9 గంటల వరకు ప్రైవేట్ ట్యాక్సీలకు ఘాట్ రోడ్డులో అనుమతి ఇవ్వడం లేదు అధికారులు. ఇవాళ రాత్రి 9 గంటల నుంచి ఎల్లుండి ఉదయం 9 గంటల వరకు ఘాట్ రోడ్డులో ద్విచక్రవాహనాలకు అనుమతి నిలిపివేస్తున్నారు. అటు రేపు 24 గంటల పాటు ఘాట్ రోడ్డులు, నడకమార్గం తెరిచి వుంచనున్నారు టిటిడి అధికారులు.

## పాలస్తీనా ప్రజలకు అండగా నిలబడద్దాం

* **ఇజ్రాయిల్ దుశ్చర్యలను భారత సమాజం ఖండించాలి**
* **వామపక్షాల సమావేశంలో వామపక్షాల జిల్లా నేతలు**
* **నేడు జిల్లాకేంద్రంలో నిరసన కార్యక్రమానికి నిర్ణయం**




ప్రజా స్ఫూర్తి, భద్రాద్రి కొత్తగూడెం: పాలస్తీనా ప్రజలకు అండగా, ఇజ్రాయిల్ దుశ్చర్యలను భారత సమాజం ముక్త కంఠంతో ఖండించాలని సిపిఐ, సిపిఎం, ఎమ్మెల్ పార్టీల జిల్లా నేతలు పిలుపునిచ్చారు. సిపిఐ జిల్లా కార్యాలయం శేషగిరిభవన్ నందు ఆదివారం జరిగిన వామపక్షాల సంయుక్త సమావేశంలో నాయకులు మాట్లాడుతూ పాలస్తీనా ప్రజలపై మారణహోమం రోజురోజుకు తీవ్ర తరమవుతోందని, ఏడాదిగా వందలాదిమంది పాలస్తీనా ప్రజలు మృతవాత పడుతున్నారని అన్నారు. అంతర్జాతీయ చట్టాలు, మానవతా పరిస్థితులను పూర్తిగా విస్మరించడంతో ఇజ్రాయిల్ రాజ్య హింసం విస్తరిస్తోందని ఆందోళన వ్యక్తం చేశారు. విస్తరణవాద స్వభావాన్ని సంతరించుకున్న ఈ దాడులను కండించాలని, పాలస్తీనాలో న్యాయం కోసం పోరాటానికి ప్రపంచ దేశాలు అవిశ్రాంతంగా అలుపెరగని పోరాటం చేయాల్సిన అవసరం ఉందని, ఇతర ప్రగతిశీల వ్యక్తులు, సంఘాలు సంఘీభావం తెలపాలని కోరారు. కేంద్రప్రభుత్వం ఈ వివాదంపై స్పష్టమైన ప్రకటన చేసి పాలస్తీనాలో శాంతిని నెలకొల్పేందుకు కృషి చేయాలని కోరారు. వామపక్షాల జాతీయ కమిటీలు, సమితీల పిలుపు మేరకు దేశవ్యాప్తంగా జరుగుతున్న నిరసన కార్యక్రమాల్లో భాగంగా సోమవారం జిల్లా కేంద్రంలో పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమం నిర్వహించాలని సమావేశం తీర్మానించింది. వామపక్షాల నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొనాలని నాయకులు పిలుపునిచ్చారు. సమావేశంలో సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా, సిపిఎం జిల్లా కార్యదర్శి అన్నవరపు కనకయ్య, ఎమ్మెల్ చంద్రన్నవర్గం జిల్లా నాయకులు కందగట్ల సురేందర్, మాస్ లైన్ జిల్లా నాయకులు పి సతీష్, న్యూ డెమోక్రసీ జిల్లా నాయకులూ గౌని నాగేశ్వర్ రావు సమావేశంలో మాట్లాడారు. ఈ సమావేశంలో వామపక్షాల నాయకులు చంద్రగిరి శ్రీనివాసరావు, వంగ వెంకట్ , భూక్యా రమేష్, మోతుకూరి మల్లికార్జునరావు, కె రత్నకుమారి తదితరులు పాల్గొన్నారు.

# యారన్ డిపో ఏర్పాటుతో నెరవేరిన మరమగ్గాల కార్మికుల కల

* **కాంగ్రెస్ ముస్తాబాద్ పట్టణ అధ్యక్షుడు గజ్జల రాజు**



ప్రజాస్ఫూర్తి, ముస్తాబాద్: వేములవాడ కేంద్రంగా రాజన్న సిరిసిల్ల జిల్లాకు 50 కోట్ల నిధులతో యారన్ డిపో మంజూరు చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసిందని, యారన్ డిపో ఏర్పాటు చేయడం వల్ల దాదాపు 30 సంవత్సరాలుగా ఎదురుచూస్తున్న మర మగ్గాల కార్మికుల కల నెరవేరిందని, యారన్ డిపో వలన తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న దాదాపు 40 వేల మర మగ్గలపై పనిచేస్తున్న 30 వేల మంది నేతన్నలకు లబ్ధి చేకూరుతుందని కాంగ్రెస్ ముస్తాబాద్ పట్టణ అధ్యక్షుడు గజ్జల రాజు అన్నారు. ముస్తాబాద్ మండల కేంద్రంలో కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు గజ్జల రాజు ఆధ్వర్యంలో తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్రపటానికి ఆదివారం పార్టీ నాయకులతో కలిసి క్షీరాభిషేకం చేశారు. యారన్ డిపో ఏర్పాటు చేయడం వలన మరమగ్గాల పరిశ్రమలోని నేతన్నలకు పెట్టుబడిదారులపై ఆధారపడకుండా నేరుగా ఉపాధి లభిస్తుందని, యారన్ డిపో టెస్కో ఆధ్వర్యంలో నిర్వహించబడుతుందని, మరమగ్గాల కార్మికులకు అవసరమగు నూలు టెస్కో క్రెడిట్ పద్ధతిలో సరఫరా చేసి వస్త్రాన్ని కొనుగోలు చేస్తుందని, ఎంతోకాలంగా ఎదురుచూస్తున్న యారన్ డిపో మంజూరు చేయడం పట్ల నేతన్నలు హర్షం వ్యక్తం చేస్తూ రాష్ట్ర ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలుపుతున్నారని అన్నారు. యారన్ డిపో మంజూరు చేసిన రాష్ట్ర సిఎం రేవంత్ రెడ్డికి, వ్యవసాయ, సహకార మరియు చేనేత శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర రావుకి, ఉమ్మడి కరీంనగర్ జిల్లా మంత్రులు దుద్దిల్ల శ్రీధర్ బాబు, పొన్నం ప్రభాకర్కు ఏర్పాటుకు కృషి చేసిన రాష్ట్ర ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్కు, కాంగ్రెస్ సిరిసిల్ల నియోజక వర్గ ఇన్‌ఛార్జి కేకే మహేందర్ రెడ్డి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు కొండం రాజిరెడ్డి, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ వెలుముల రాంరెడ్డి, కేకే యువసేన నాయకులు అరుట్ల మహేష్ రెడ్డి, ఎన్ఎస్‌యుఐ నాయకులు మిరు దొడ్డి భాను, శీల ప్రశాంత్, కరెడ్ల కొండల్ రెడ్డి, తాడేపు కొమురయ్య, రామచంద్ర రెడ్డి, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు మామిళ్ల శ్రీకాంత్, తదితరులున్నారు.